గ్రామీణ రోడ్లకు మహర్దశ

- రూ.కోట్ల వ్యయంతో పనుల పూర్తి
- కష్టాలు తీరాయని ప్రజల హర్షం


రూ.6.55 కోట్లతో పూర్తయిన హిందూపురం -పాలసముద్రం రహదారి


నూతన శోభను సంతరించుకున్న హిందూపురం-సోమందేపల్లి రహదారి

హిందూపురం అర్బన్: ఎక్కడ చూసినా గుంతలు, రెండు వైపులా ముళ్ల కంపలు, మట్టి రోడ్లకూ నోచుకోని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఇదంతా గతం... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టింది. కొత్త రోడ్ల నిర్మాణం, పాడైపోయిన రోడ్లకు ప్రత్యేక ప్యాకేజీ కింద రోడ్ల పునరుద్ధరణ పనులు చేపట్టడంతో గ్రామీణ రోడ్లు ఇప్పుడు అద్దంలా మెరుస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ వచ్చిన నాలుగేళ్లలో హిందూపురం నియోజకవర్గంలో రూ.50 కోట్లను 11 రోడ్లకు ఖర్చు చేశారు. దీంతో 80 కిలో మీటర్ల మేర రోడ్ల రూపురేఖలు మారిపోయాయి. ఇందులోనూ గతుకుల రోడ్ల పునరుద్ధరణకు ప్రాధాన్యతం ఇవ్వడంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సజావుగా జరుగుతున్నాయి.

రోడ్ల పనులు ఇలా...

ప్రత్యేక మరమ్మతుల కింద ప్రభుత్వం హిందూపురం- కంచిసముద్రం రహదారికి రూ.2.70 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేశారు. అలాగే రూ.కోటితో జాతీయ రహదారి 44 నుంచి టేకులోడు పారిశ్రామికవాడకు పనులు చేశారు. హిందూపురం వయా పాలసముద్రం రహదారికి రూ.6.55 కోట్లు రహదారి పనులు పూర్తయ్యాయి. హిందూపురం- సోమందేపల్లి రోడ్డుకు రూ.4.90 కోట్లు కేటాయించి పూర్తి చేశారు. చిలమత్తూరు-స్టేట్ బార్డర్ వరకు రోడ్డుకు రూ.కోటితో పనులు చేపట్టారు. కొడికొండ వయా సింగిరెడ్డిపల్లి మీదుగా గోరంట్ల రహదారికి రూ.28.80 కోట్లతో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇక పలు రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం లక్షల్లో ఖర్చు చేసింది. ఏటా మెయిన్‌టెన్స్‌కు నిధులు ప్రభుత్వం విడుదల చేస్తుండటంతో బెంగళూరు రోడ్డు, కంచి సముద్రం రోడ్డు, గోళ్లాపురం రహదారులకు మరమ్మతులు చేశారు. అలాగే హిందూపురం-యూ.బసవనపల్లి, కిరికెర-కొటిపి-జీ మాకులపల్లి , అలాగే సేవామందిర్ నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు రోడ్ల నిర్మాణానికి రూ.50 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి.

గతుకుల ప్రయాణం తప్పింది



హిందూపురం నుంచి పాలసముద్రం మీదుగా గోరంట్లకు వెళ్లే రహదారిని పునరుద్ధరించడం హర్షణీయం. ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు చేపట్టిన తర్వాత మారుమూల గ్రామాలకు కూడా పక్కా రోడ్డు సదుపాయం కల్పించారు. దీంతో గతుకుల ప్రయాణ బాధలు తప్పాయి. గతంలో గతుకుల రోడ్ల మీద రాక పోకలు చేయాలంటే నరకం కనపడేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.

– రామచంద్ర, చిన్నపరెడ్డిపల్లి, చిలమత్తూరు మండలం

ఇప్పుడు ఎలాంటి ఇబ్బందీ లేదు



హిందూపురం నుంచి కొండూరు, లేపాక్షి రహదారి గతంలో గుంతలమయంగా ఉండేది. వర్షాకాలంలో ఆ గోతుల్లో నీళ్లు నిలిచి ఇబ్బంది నానా కష్టాలు పడేవాళ్లం. ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకొన్నాయి. జగనన్న అధికారంలోకి వచ్చాక దీన్ని రూ. కోటితో రోడ్డును పునరుద్ధరించారు. ఇప్పుడు పనుల కోసం హిందూపురం వెళ్లాలంటే ఎలాంటి ఇబ్బంది లేదు.

– నంజుండప్ప, కొండూరు, లేపాక్షి మండలం

రోడ్ల పునరుద్ధరణపై దృష్టి

హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణపై దృష్టిసారించాం. అలాగే కొత్త రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు వెళ్లే రహదారులకు రూ. కోట్ల నిధులు ఖర్చు చేసి పనులు చేస్తున్నాం. ఇప్పటికే ఎన్నో పనులు పూర్తవడంతో రవాణా సజావుగా సాగుతోంది.

– మోహన్, ఏఈ, రోడ్లు భవనాలశాఖ, హిందూపురం

క్లుప్తంగా

నేడు ఆత్మీయ సమావేశం

గోరంట్ల: పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషియల్ మీడియా ప్రతినిధులతో గురువారం స్థానిక రంగమహల్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నియోజకర్గంలోని అన్ని మండలాల సోషియల్ మీడియా ప్రతినిధులు హజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అన్న ప్రసాదానికి రూ.2 లక్షల విరాళం


ఆలయంలో విరాళ దాతలు, కమిటీ సభ్యులు

లేపాక్షి: మండల కేంద్రంలో ఉన్న లేపాక్షి ఆలయానికి విచ్చేసే పర్యాటకులు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన సత్రం నిర్వహణకు విరాళాలు పెద్ద ఎత్తున అందుతున్నాయి. ఇందులో భాగంగా అన్నప్రసాదం సేవా ట్రస్ట్‌కు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే ప్రియాక్రిష్ణ రూ. 2 లక్షల విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాతలకు అన్నదాన కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారిని సత్కరించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


గ్యాస్ గోడౌన్ సమీపంలో ఎగసి పడుతున్న మంటలు

చిలమత్తూరు: మండల కేంద్రానికి సమీపంలో చెరువుకట్ట కింద ఉన్న ఇండేన్ గ్యాస్ గోడౌన్ వద్ద జమ్ముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో బుధవారం సాయంత్రం గౌడౌన్ చుట్టు పక్కల భారీగా అగ్నికీలలు ఎగసి పడ్డాయి. ఈ ఘటనతో స్థానిక ప్రజలు, వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. కాగా మంటలు ఆర్పేందుకు ఏజెన్సీ నిర్వాహకులు గానీ, పోలీసులు కానీ ఎలాంటి ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. మంటలు వ్యాపించిన సమయంలో గాలి లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.

వృద్ధాశ్రమానికి సరుకుల అందజేత


సరుకులను అందిస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: మండలంలోని ఆమిదాలగొంది వేంకటేశ్వర వృద్ధాశ్రమానికి ఏఆర్ కానిస్టేబుల్ సీ జగదీష్ రూ.20 వేల విలువ చేసే వంట సరుకులు, రూ.5 వేల నగదును నిర్వాహకులకు అందజేశారు. జగదీష్ తల్లి స్వర్గీయ సరోజమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం కూడా చేశారు. కార్యక్రమంలో రంగనపల్లి సర్పంచ్ నాగేంద్ర, స్థానికులు పాల్గొన్నారు.

ఎండీయూ ఆపరేటర్లపై కేసు నమోదు


సరుకుల పంపిణీని తనిఖీ చేస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారి శివశంకర్

మడకశిరరూరల్: మండలంలోని గుర్రపుకొండ, సిద్దగిరి గ్రామాల్లో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్‌కార్డు లబ్ధిదారులకు సరుకులు పంపిణీ జరుగుతున్న తీరును బుధవారం హిందూపురం లీగల్ మెట్రాలజీ అధికారి జీ శివశంకర్ తనిఖీ చేశారు. బియ్యం పంపిణీ, తూకాల్లో తేడాలను రేషన్ కార్డు లబ్ధిదారులతో వివరాలు సేకరించారు. తూకాల్లో తేడా వస్తే తప్పనిసరిగా సెల్ నంబర్ 7989005014కు ఫిర్యాదు చేయాలని సూచించారు. బియ్యం తూకాల్లో తేడా ఉండటంతో గుర్రపుకొండ, సిద్దగిరి గ్రామాలకు చెందిన ఎండీయూ ఆపరేటర్లపై కేసు నమోదు చేశామన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ

అమరాపురం: మండలంలోని 11 పంచాయతీ పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు, ఉద్యోగులు, కార్యాచరణ కమిటీ సభ్యులకు ఈ నెల 18, 19 తేదీల్లో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. వెలుగు, ఎంపీడీఓ కార్యాలయాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా చౌడేశ్వరీదేవి జ్యోతుల ఉత్సవం


అలంకరణలో చౌడేశ్వరీదేవి


జ్యోతులు సమర్పించేందుకు వెళ్తున్న భక్తులు

హిందూపురం: స్థానిక చౌడేశ్వరికాలనీలో బుధవారం చౌడేశ్వరీదేవి జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తెల్లవారుజామున మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో భక్తులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ ధర్మకర్త రాజు, స్థానిక వైఎస్సార్‌సీపీ వార్డు కౌన్సిలర్ రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక


సంక్షేమ లబ్ధి వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక పిలుపునిచ్చారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు ముక్కిడిపేట-2 కౌన్సిలర్ రోషన్ అలీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రతి గడప గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ లబ్ధి వివరాలను వివరించారు.

వైఎస్సార్‌సీపీకి పట్టంకట్టండి..

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో ప్రజలు ఎంతో నమ్మకంతో రెండుసార్లు బాలకృష్ణను ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. అయితే ఏనాడైనా ఆయన ప్రజల ఇంటి ముందుకు వచ్చి ఇబ్బందులు, సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన దాఖలాలు మాత్రం లేదని విమర్శించారు. ఏదైనా ఇబ్బంది కల్గితే మనం ఎవరి ఇంటికి వెళ్లాలని ఒక్కసారి ఆలోచించాలని వివరించారు. ఎప్పటికైనా స్థానికంగా ఎమ్మెల్యే ఉంటే ఏ సమయంలోనైనా వెళ్లి సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షాజియా, ఆసిఫ్, గిరి, మల్లికార్జున గౌడ్, నాగేంద్రబాబు మల్లికార్జున, నాగేంద్రమ్మ, జేసీఎస్ కన్వీనర్ నౌషాద్, పట్టణ మైనారిటీ కన్వీనర్లు అయూబ్, షాజహాన్, పట్టణ ఏ బ్లాక్ మహిళా కన్వీనర్ భాను, వార్డు ఇన్‌చార్జిలు చాంద్ భాషా, దాదు, ఇమ్రాన్, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, ఇలియజ్, రామ్మూర్తి, మస్తాన్, ఇహసాన్, గఫర్, రఘురాం, రిజ్వాన్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

హిందూపురం అర్బన్: సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టిందని మండల అధికారులు కుళ్లాయప్ప, నటరాజ్, కార్యదర్శి గంగాధర్ తెలిపారు. బుధవారం మండలంలోని మనే సముద్రం, చలివెందుల, బాలంపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయండి


శాంతమ్మను కలసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుకొండ: వైఎస్సార్‌సీపీ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆ పార్టీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ తెలిపారు. బుధవారం పెనుకొండలో పలువురు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎల్లప్పుడూ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని , ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతమ్మను కలసిన వారిలో వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ బోయ నరసింహ, నాయకులు గుట్టూరు ఆంజనేయులు, మున్సిపల్ చైర్మన్ ఉమ్మర్‌ఫారుక్, వైస్ చైర్మన్ సునీల్ తదితరులున్నారు.

చంద్రబాబుకు సింగిల్‌గా పోటీచేసే దమ్ము లేదు


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

- దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, తోక పార్టీలతో జతకట్టినా జగనన్న ప్రభంజనం ఆపలేరు
- మంత్రి ఉషశ్రీచరణ్

రొద్దం: 'వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు సింగిల్ పోటీ చేసే దమ్ము ధైర్యం లేవు. దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, తోక పార్టీలతో జతకట్టినా జగనన్న ప్రభంజనాన్ని ఆపడం ఎవరితరం కాదు' అని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ అన్నారు. బుధవారం మండలంలోని కందుకూర్లపల్లి, చిన్నకోడిపల్లి, కల్లుకుంట, నల్లూరు, చోళేమర్రి, బొమ్మిరెడ్డిపల్లి, పాత గొబ్బరంపల్లి, కొత్త గొబ్బరంపల్లి, సానిపల్లి గ్రామాల్లో మంత్రి పర్యటించారు. ప్రతి గ్రామంలో మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటానని.. తనను ఆదరించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డిపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో చంద్రబాబు ఎంతమందితో కలిసొచ్చినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరన్నారు. వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని, జగనన్న సంక్షేమ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, నల్లూరు సర్పంచు క్రిష్టప్ప, చోళేమర్రి ఎంపీటీసీ శివానందరెడ్డి, సానిపల్లి సర్పంచ్ పరమేష్, ఎంపీటీసీ శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు మారుతీరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, ముఖ్య నాయకులు అక్కులప్ప, ఎన్ నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

రొళ్ల: గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఎంపీడీఓ ఆజాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) పై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో విడుదల కానున్న నిధులతో పంచాయతీల వారిగా చేపట్టనున్న అభివృద్ధికి సంబంధించిన అవసరమైన పనుల గుర్తించి నివేదికలు తయారు చేసి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయాలన్నారు.

గుడిబండ: మండల కేంద్రలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ రామారావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ నాగరాజు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి


ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పరిగి: విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని అలవరచుకోవాలని బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప తెలిపారు. మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో బాలాజీ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపును ప్రారంభించారు. వీరభద్రప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మల్లక్క, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ఎస్కేయూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్‌రావు పాల్గొని మాట్లాడారు. సేవా భావాన్ని చాటేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఆదినారాయణరెడ్డి, ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్, కృష్ణారెడ్డి, సచివాలయ మహిళా కానిస్టేబుల్ వీణ, ఎన్ఎస్ఎస్ పీఓలు అంజలి, ప్రియాంక పాల్గొన్నారు.

అన్నదాన కమిటీ సభ్యులకు సన్మానం


సన్మాన సభలో పాల్గొన్న పోలీసులు, కమిటీ సభ్యులు

లేపాక్షి: మండల కేంద్రంలోని శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి అన్నదాన కమిటీ సభ్యులను పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కంజాక్షన్ బుధవారం అన్నదాన భవనంలో సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కంజాక్షన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా 5 వేల మంది సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజనాలు వడ్డించడం హర్షణీయమన్నారు. అతి తక్కువ సమయంలో పోలీసులకు వసతితో పాటు భోజన వసతి కల్పించారని కొనియాడారు. భవిష్యత్తులో అన్నదాన కార్యక్రమానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కమిటీ సభ్యులకు పూలమాలలు, మెమొంటోలను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ సీఐ వేణుగోపాల్ , ఎస్ఐ గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ల నియామకం

మడకశిర: మడకశిర, గుడిబండ మండలాలకు నూతన తహసీల్దార్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. మడకశిర తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు, గుడిబండ తహసీల్దార్‌గా ప్రతాప్‌రెడ్డిని ప్రభుత్వం నియమించిందన్నారు. వారు కర్నూలు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి రానున్నారని పేర్కొన్నారు. ఈ రెండు మండలాలకు రెగ్యులర్ తహసీల్దార్లు లేకపోవడంతో ప్రభుత్వం కొత్తగా తహసీల్దార్లను నియమించింది. వీరు నేడో రేపో బాధ్యతలు తీసుకుంటారని స్థానిక అధికారులు తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

పరిగి: మండలంలోని శ్రీరంగరాజుపల్లికి చెందిన వేమారెడ్డి (15) అనే విద్యార్థికి గత మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. అయితే కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ వేమారెడ్డి బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వేమారెడ్డి శ్రీరంగరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా పరిగిలోని ఆలయంలో పూజల అనంతరం ఆటోలో తన సొంత ఊరికి వెళ్తున్న క్రమంలో కాలువపల్లి సమీపంలో ట్రాక్టర్ ట్యాంకర్ ఢీకొటిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. తమ బిడ్డ మృతి చెందడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

రేపు యోగి వేమన విగ్రహావిష్కరణ


మాట్లాడుతున్న రెడ్డి సంఘం నాయకులు

పెనుకొండ: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదికవి యోగి వేమన విగ్రహాన్ని 19వ తేదీన ఆవిష్కరించనున్నట్లు రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. బుధవారం నాయకులు సమావేశమై విగ్రహ ఏర్పాటుపై చర్చించారు. యోగి వేమన జయంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ చేస్తున్నామని, రెడ్డి సోదరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మరుతీరెడ్డి సుగణకారరెడ్డి, మధుసూధనరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లతోనే ప్రమాదం

రొద్దం: మండల పరిధిలోని తురకలాపట్నం సమీపంలో మంగళవారం విద్యుదాఘాతానికి రెండు ఎద్దులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం జరగడానికి వేటగాళ్లే కారణమని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు తెలిపారు. పందుల వేటగాళ్లు 11 కేవీ విద్యుత్ లైన్ నుంచి జీరో వైర్ ద్వారా కరెంట్ పెట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు.

భక్తిశ్రద్ధలతో హారతి ఉత్సవం


అలంకరణలో కరియమ్మదేవి

అమరాపురం: మండలంలోని నిద్రగట్ట గ్రామంలో వెలసిన కరియమ్మదేవికి భక్తులు బుధవారం హారతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సామూహికంగా డప్పు వాయిద్యాలతో ఆలయం వరకూ ఊరేగింపుగా చేరుకున్నారు. అమ్మవారికి హారతులిచ్చి మొక్కులు చెల్లించారు.

నేడు మంత్రి పర్యటన

సోమందేపల్లి: మండలంలోని తుంగోడు గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, పెనుకొండ వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ గురువారం ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

రేపు మండలస్థాయి క్రీడాపోటీలు

మడకశిరరూరల్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం నుంచి రెండు రోజులు పాటు మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోనిబాయి తెలిపారు. 19న మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు.

జన సంపర్క సభలకు స్పందన

పావగడ: తాలూకాలోని అరసికెర, మంగళవాడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన సంపర్క సభలకు ప్రజల నుంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే వెంకటేష్ దృష్టికి తీసుకొచ్చారు. తహసీల్దార్ వరదరాజు, టీపీఎస్ ఈఓ జానకీరామ్, టీహెచ్ఓ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.